# పోలింగ్ ప్రక్రియపై అవగాహన తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే.జెండగే

- ఎన్నికల నిర్వహణలో పీఓ, ఏపీఓల పాత్ర కీలకం
- ఓటింగ్ గోప్యతను కాపాడాలి
- పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరికలెక్టరేట్, అక్టోబర్ 31 : పోలింగ్ ప్రక్రియ, ఇ.వి.ఎం. యంత్రాల పనితీరుపై పీఓ, ఏపీఓలు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే సూచించారు. మంగళవారం పట్టణం లోని వెన్నెల కాలేజీలో భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానంపై నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పీఓ, ఏపీఓల పాత్ర కీలకమని అన్నారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు 1005 ప్రిసైడింగ్ అధికారులకు, 1005 అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పోలింగ్‌కు 90 నిమిషాల ముందు మాక్ పోల్ నిర్వహించాలన్నారు. మాక్ పోల్ సమయంలో కనీసం 50ఓట్లు వేయాలని, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఓటింగ్ గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం –7లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని సూచించారు. ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్, ఛాలెంజ్, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమాల్లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ స్థాయి ట్రైనర్స్ శిక్షణ ఇచ్చారు. భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి, రిటర్నింగ్ ఆఫీసర్ అమరేందర్, డీఈఓ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### షోకాజ్ నోటీసులు జారీ

శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరైన 23 మంది అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే షోకాజ్ నోటీసులు జారీచేశారు. నోటీసులు జారీ అయిన అధికారులు 3రోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. అనివార్య కారణాల రీత్యా హాజరు కాని వారికి బుధవారం శిక్షణా తరగతులకు హాజయ్యేందుకు అవకాశం కల్పించామన్నారు.

### సమగ్ర నివేదికలు అందించాలి

భువనగిరికలెక్టరేట్ : ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల వ్యయ వివరాలపై అధికారులు సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టరు హమనుంతు కే.జెండగే అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎలక్షన్ ఎక్స్పెండిచర్ టీంలోని అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, నియోజక వర్గాల నోడల్ అధికారులు, అకౌంటింగ్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యే నాటి నుంచి ఎన్నికల కమిషన్ నిర్ధారించిన రేట్ల ప్రకారం అభ్యర్థుల ఖర్చు వివరాలు, తదితర అంశాలపై బృందాల సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సహకార అధికారి, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ నోడల్ అధికారి శ్రీనివాసరావు ఉన్నారు.



మెహర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

# రైతు గోసను తీర్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- రైతు బంధును ఆపాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ ఖతం
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

భువనగిరి అర్బన్, అక్టోబర్ 31: రైతుల గోసను తీర్చింది బీఆర్ఎస్ ప్రభ్వుమేనని బీఆర్ఎస్ పార్టీ జిలా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏండ్ల క్రితం ఉన్న ప్రభుత్వాలు ఏనాడూ రైతులను పట్టించుకోలేదన్నారు. రైతు బంధును ఆపాలని చూస్తే రైతులు కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో ఖతం చేస్తారని హెచ్చరించారు. ఉమ్మడి న ల్గొండ జిల్లాలో టీఆర్ఎస్ పార్టీ 12 సీట్లు కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

### కాంగ్రెసోళ్ల మాటలు ప్రజలు నమ్మరు

కాంగ్రెసోళ్లు చెప్పే మాయమాటలు భువనగిరి నియోజకవర్గ ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. 2014 నుంచి ఇప్పటివరకు రైతులకు, ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం చేసిన సంక్షేమం కళ్ళముందే కనిపిస్తుందని తెలిపారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. రాష్ట్ర నాయకులు కల్లూరి రామచం ద్రారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు, నాయకులు మధుసూ దన్‌రెడ్డి, రాఘువేందర్‌రెడ్డి, అబ్బగాని వెంకట్ గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

భూదాన్ పోచంపల్లి: అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మెహర్‌నగర్, జలాల్పూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఓటర్లను ఆప్యాయంగా కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. కనుముక్కులకి చెందిన 15మంది, మెహర్‌నగర్‌కి చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, కోట పుష్పలత మల్లారెడ్డి, పాక వెంకటేష్‌యాదవ్, కందాడి భూపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, చిలువేరు బాలనరసింహ, సీర్పంగి స్వాతి వెం కటేశం, పర్ని రజితమల్లారెడ్డి,రావుల శేఖర్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, లింగస్వామి పాల్గొన్నారు.

# ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు



12వ వార్డు ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూతురు మన్వితారెడ్డి

భువనగిరి అర్బన్, అక్టోబర్ 31: రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరినట్లు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కూతురు మన్వితా తెలిపారు. మంగళవారం పట్టణంలోని 12, 13వ వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. 12వ వార్డు కౌన్సిలర్ ఊదరి లక్ష్మిసతీష్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ పట్టణ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసే చేరికలు

భువనగిరికలెక్టరేట్ : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తాజ్‌పూర్ సర్పంచ్ బొమ్మరపు సురేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ అన్నారు. తా జ్‌పూర్ గ్రామానికి చెందిన 15మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండె శ్రీను, సంగరాజు, కొం డల్, సంగరాజు సాయిలు, వెంకటేష్, ఓరుగంటి చంద్రయ్య, ఎస్‌కే జమాల్, బింగి మైసయ్య మంగళవారం బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బొమ్మరపు బాలరాజ్, నాయకులు రమేష్ గౌడ్, నాయకులు గుల్లని రాజు, రాంపల్లి అరుణ్, పండగ కిరణ్, గంజి సందీప్, ఎస్.కే. యాకూబ్, ర్యాకల నరసింహ, రాంపల్లి మల్లేష్, ఉడుత రాజు, కోట గోవర్ధన్, ఎస్.కే. అహ్మద్, ఓరిగంటి వెంకటేష్, కృష్ణ సుధీర్, భాస్కర్, మహేష్, లక్ష్మీనారాయణ, సాయికుమార్, దేవేం దర్ పాల్గొన్నారు.

బీబీనగర్: నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని కొండమడుగులో మంగళవారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌గౌడ్, భువనగిరి మార్కెట్ కమిటటీ డైరెక్టర్ చీర ఐలయ్య, నాయకులు కడెం చంద్రశేఖర్, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్, పంజాల రమేష్, ఎండీ మున్నా ఉన్నారు.

# 'రావి' నివాసంలో పూర్వవిద్యార్థుల శ్రమదానం

భువనగిరికలెక్టరేట్, అక్టోబర్ 31 : బొల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు మంగళవారం సాయుధపోరాట సేనాని, మాజీ ఎంపీ రావి నారాయణరెడ్డి నివాసగృహంలో స్వచ్ఛంద శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు లక్ష్మినారాయణ, తిరుమణిదాసు దశరథ, శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశ ప్రథమ పార్లమెంటు భవనాన్ని ప్రారంభించిన గొప్పవ్యక్తి నారాయణరెడ్డి అని కొనియాడారు.



'రావి' నివాసగృహంలో శ్రమదానం చేస్తున్న బొల్లేపల్లి జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులు

# పల్లెల్లో సమగ్రాభివృద్ధి

భువనగిరికలెక్టరేట్, అక్టోబర్31: సీఎం కేసీఆర్ సారథ్యంలో పల్లెల్లో సమగ్రాభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనతిరెడ్డి తెలిపారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ని గెలిపించాలని కోరుతూ మంగళవారం వడపర్తి, ముత్తిరెడ్డి గూడెం గ్రామాల్లో విస్తృత ప్రచారాలు చేపట్టారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, కొలుపుల అమరేందర్, ఏనుగు సంజీవరెడ్డి, జనగాం పాండు, నీల ఓంప్రకాష్‌గౌడ్, అతికం లక్ష్మినారాయణగౌడ్, ఎడ్ల సత్తిరెడ్డి, బల్గూరి మధుసూదన్‌రెడ్డి, కేశవపట్నం రమేష్, జక్క రాఘువేందర్‌రెడ్డి, ర్యాకల శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి

# సీఎం కేసీఆర్‌తోనే బీసీ వర్గాల అభ్యున్నతి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి
- వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి

వలిగొండ, అక్టోబర్31: బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌తోనే బడుగు, బలహీన వర్గా అభ్యున్నతి జరిగిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అరూరు, చిత్తాపురం, పులిగిల్ల గ్రామాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను తెలంగాణ అమలు అవుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా ఉందన్నారు. భువనగిరి నియోజక వర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పైళ్ల చేసిన కృషిని బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇంటింటికి వెళ్లి వివరించాలని సూచించారు. కారు గుర్తుకు ఓటు వేసేలా ఓటర్లను అభ్యర్ధించి ఎమ్మెల్యే పైళని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్ధన్‌రెడ్డి, అరూరు పీఏసీఎస్ చైర్మన్ చిట్టెడి వెంకట్‌రాంరెడ్డి, ఏనుగు అంజిరెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, తుమ్మల సంతోష్, నలబోలు నర్సింహ, కొమిరెల్లి సంజీవరెడ్డి, జక్క వెంకట్‌రెడ్డి, డేగల పాండరి, చెరుకు శివయ్య, నోముల మల్లేష్, ఎల్లయ్య, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.